ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం | 27 | మార్చి | 2025 | పేజీలు: 3

## వైద్య ఆరోగ్యశాఖలో నేటి నుంచి
# బయోమెట్రిక్ హాజరు

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్26 ( ప్రజాజ్యోతి). జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో రేపటి నుంచి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల లో బయోమెట్రిక్ అటెండెన్స్ అమలు చేస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్ తెలిపారు. గతంలోనే అన్ని ఆరోగ్య కేంద్రాలలో బయోమెట్రిక్ ద్వారా హాజరును పర్యవేక్షించడం జరిగిందని అయితే సాంకేతిక ఇబ్బందుల వల్ల బయోమెట్రిక్ మరమ్మత్తుల వల్ల కొంతకాలంగా కొన్ని ఆరోగ్య కేంద్రాలలో బయోమెట్రిక్ పనిచేయలేదని తెలిపారు. వాటన్నిటిని కూడా మరమ్మత్తులు చేయించి అవసరమైన చోట కొత్త వాటిని బిగించి ఆరోగ్య కేంద్రాలలో బయోమెట్రిక్ హాజరును రేపటి నుంచి అమలు చేస్తున్నట్టు తెలిపారు.

# 5వ షెడ్యూల్ గ్రామాలు ప్రకటించాలి

## పార్లమెంట్‌లో ప్రస్తావించిన ఎంపీ నగేష్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 26, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలోని ఆది లాబాద్ జిల్లాలో ఉన్న ఏజెన్సీ ఐదవ షెడ్యూల్ లో ఉన్న గ్రా మాలను ప్రభుత్వం ప్రకటించా లని, ముందుగా ఐదవ షెడ్యూ ల్ ప్రాంత గిరిజనులు, గిరిజనే తరుల ప్రజలతో ప్రత్యేక సమా వేశాలు ఏర్పాటు చేయాలని ఆదిలాబాద్ పార్లమెంటు స భ్యుడు గోడం నగేష్ కోరారు. ఆదిలాబాద్ పార్లమెంట్ స భ్యులు గోడం నగేష్ బుదవా రం లోకసభలో మాట్లాడుతూ ప్రస్తుతం రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ జాబితా గ్రామాలను అనుకొని ఉన్న – 50% కంటే ఎక్కువ శాతం గిరిజనులు ని వసిస్తున్న గ్రామాలను రాజ్యం గం లోని 5వ షెడ్యూల్ గ్రామా లుగా ప్రకటించాలని అన్నారు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రంలో ఉన్నప్పుడు పలుమా ర్లు పార్లమెంట్



సమావేశాలు లో ప్రాస్తావునకు వచ్చినప్పటి కీ ఆ సమస్యను పెండింగ్ లో ఉంచారని దానిని మళ్లీ ఏ మా త్రం పార్లమెంట్ లో ప్రస్తావించ లేదని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, ప్రస్తుత తెలంగాణ కూడ 50% కంటే ఎ క్కువ శాతం గిరిజనులు నివ సిస్తున్న గ్రామాలను 5వ షె డ్యూల్ గ్రామాలుగా ప్రకటించా లని, అందుకు కేంద్ర ప్రభుతాని కి ఆదేశాలు ఇవ్వాలని లోక్ సభ స్పీకర్ నువిన్నవించినారు. కేంద్ర ప్రభుత్వం త్వరగా నిర్ణ యం తీసుకోవాలని అన్నారు. దీనివల్ల రెండు రాష్ట్రాల గిరిజ నులకు లాభం జరుగుతుందని అన్నారు.

## నేడు ఆదిలాబాద్‌కు రాష్ట్ర
# ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ రాక

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 26, (ప్రజా జ్యోతి)** నేడు ఆదిలాబాద్ జిల్లాకు తె లంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమి షన్ చైర్మన్ బక్కి వెంకటయ్య రానున్నారు. ఈ మేరకు అధి కారికంగా ప్రకటన విడుద లైం ది. వెంకటయ్య ఉదయం హై దరాబాద్ నుంచి రోడ్డు మార్గం ద్వారా 10 గంటలకు గుడిహ త్నూర్ చేరుకుంటారు. గుడిహ త్నూర్ లో భారత రాజ్యాంగ ని ర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అం బేద్కర్ విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులు అర్పిస్తారు. అనంతరం అక్కడె ఆదివాసి గిరిజనుల ఆరాధ్య దైవం కొమ రం భీమ్ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులు అర్పిస్తా రు. అనంతరం ఇటీవల అత్యా చారానికి గురైన దళిత బాలిక కుటుంబాన్ని పరామర్శిస్తారు. అనంతరం అక్కడి నుండి బ యలుదేరి ఆదిలాబాద్ చేరు కుంటారు. అదిలాబాదులో నీ కలెక్టరేట్ సమావేశం మందిరం లో జరిగే సమీక్ష సమావేశానికి హాజరవుతారు. అనంతరం డిసిసి బ్యాంకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు పై చర్చిస్తా రు. అనంతరం సాయంత్రం ఐ దు గంటలకు తిరిగి గుడిహ త్నూర్ మండలంలోని చిన్న మల్కాపూర్ గ్రామంలో గిరిజ నుల సంస్కృతి కళారూపాల ను తిలకిస్తారు. అనంతరం ఆ యన ఆదిలాబాద్ లో బస చే సి తిరిగి మరుసటి రోజు 28 న ఉదయం ఏడు గంటలకు బ యలుదేరి ఆశి ఫాబాద్ జిల్లా కలెక్టరేట్ లో జరిగే 11 గంటల కు సమీక్ష సమావేశానికి హాజ రవుతారు. అనంతరం అక్కడే మధ్యాహ్నం భోజనం చేసి అ నంతరం మంచిర్యాలకు బయ లుదేరుతారు. మంచిర్యాలలో జరిగే సమీక్ష సమావేశానికి హా జరైన అనంతరం రాత్రి ఎక్కడ ఇబ్బంది చేస్తారు అక్కడి నుం చి 29న ఉదయం జైపూర్ లో జరిగే కార్యక్రమంలో పాల్గొని అక్కడి నుండి పెద్దపల్లి బయ లుదేరి వెళ్తారు.

## ప్రజల రక్షణ, భద్రత
# పోలీస్ బాధ్యత

## బెల్లంపల్లి రూరల్ సీఐ ఆఫ్జలుద్దిన్



బెల్లంపల్లి, మార్చి 26(ప్రజాజ్యోతి) రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాలతో మంచిర్యాల డిసిపి పర్యవేక్షణలో బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ సూచనల మేరకు బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని నెం. 2 ఇంక్లైన్ బస్తి లో బెల్లంపల్లి రూరల్ సీఐ ఆఫ్జలుద్దిన్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఎస్సైలు ..మిగతా 2లో

## రికార్డు ధర పలికిన
# మామిడి తోట వేలంపాట



ఆదిలాబాద్ బ్యూరో మార్చి 26, (ప్రజా జ్యోతి) ఉట్నూర్ ఐటీడీఏ పరిధిలోని ఉట్నూర్ ఉద్యాన నర్సరీ లో మామిడి తోట బహిరంగ వేలం లో ఎన్నడూ లేని విధంగా రికా ర్డు ధర పలికింది.ఉట్నూర్ ఉ ద్యాన నర్సరీలో ఉన్న 350 మామిడి చెట్లకు బుధవారం ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధి కారి ఖుష్బూ గుప్తా అధ్యక్షత న జరిగిన వేలంపాటలో రూ. 10,05,000/- (పదిలక్షల ఐదు వేల రూపాయలు) పలికింది. ఉట్నూర్, మంచిర్యాల, బెల్లం పల్లి, మందమర్రి, జైనూర్, ఆది లాబాద్ ప్రాంతాల నుండి 17 మంది వ్యాపారస్తులు పాల్గొన్న ఈ వేలంపాటలో న్యాను అనే వ్యక్తి రూ. 10,05, 000/- లకు తోటను దక్కించుకున్నారు. గ తంలో 2021 లో అత్యధికంగా ..మిగతా 2లో

## నేటి నుంచే శనిదోష నివారణ జపాలు ప్రారంభం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్26 ( ప్రజాజ్యోతి).** నిర్మల్ జిల్లా కేంద్రంలోని శాకెర శ్రీ సత్యనారాయణ స్వామి సహిత శివపంచాయతన వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శనిదోశ నివారణార్థం విశేష జపాలు ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు స్థానిక జ్యోతిష్యులు ఇందుర్తి ఆచార్య కళ్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ ఈ నెల 29నుంచి మేషరాశి నుంచి మీనరాశిలోకి శని ప్రవేశిడ్తున్నాడని తెలిపారు ఈ మార్పు కుంభ, మీన, మేష ,మకర రాశులకు ఏలిననాటి శని, అలాగే కర్కాటక మరియు ధను రాశులకు అష్టమ, అర్ధాష్టమ శని దోషాలను కలిగిస్తుందని ఆయన అన్నారు. అయినా ఈ రాశులవారు ఎవరూ ఆందోళన పడే అవసరం లేదని తెలిపారు. ఎందుకంటే శని పీడించే గ్రహం కాదు, మనల్ని క్రమశిక్షణలో పెట్టే గ్రహమని శని భగవానుడు కర్మాధిపతి కాబట్టి, మన కర్మకు తగిన ఫలాన్నే మనకు ఇస్తాడని కళ్యాణ్ సూచించారు.అయినా శని భగవానుడిని భక్తితో ప్రార్థించి, మనలో మార్పు తెచ్చుకుంటే చాలనీ ఏ శనిదోషమూ మనల్ని పీడించదని ఆయన వివరించారు. అలాగే ఈ నెల 29న, శనివారం అమావాస్య రావటం శని పూజలకు విశేషమని కనుక ఆరోజు స్థానిక శాకెర శ్రీ సత్యనారాయణ స్వామి సహిత శివపంచాయతన వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఉదయం 9గంటల నుండి మధ్యహ్నాం 1గంటల వరకు శనిగ్రహ ప్రభావమున్న రాశులైన మీనం ,మేషం ,కుంభం ,ధనస్సు ,సింహం ,కన్య ,మకర రాశుల వారికి ప్రత్యేకంగా వారి వారి గోత్రనామాలతో శనికి సంబంధించిన ఒక లక్ష జపాలు ,ఒక వెయ్యి ఒకవంద ఎనిమిది అర్ఘ్యాలు ,నువ్వుల నూనెతో హెూమం నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన వారిచే నల్ల నువ్వులు పరిహార దానాలు మంత్రయుక్తముగా ఇప్పించబడుతుందని అన్నారు.ఈ శని దోశ నివారణార్థం నేటి నుండి బ్రాహ్మణోత్తములచే జపాలు నిర్వహిస్తున్నామని తెలియచేశారు. ఈ జపాలు బ్రహ్మశ్రీ నాలం వెంకటరమణ జ్యోషి ,చిలుకమర్రి రమణా చార్యులు ,జనార్దన్ శర్మ , పవన్ జ్యోషి శర్మ ,పట్వారి గోపాలకృష్ణ జ్యోషి ,సంతోష్ శర్మ ,కట్టె కళ్యాణ్ శాస్త్రి నిర్వహిస్తారని తెలిపారు. శనివారం అమావాస్య రోజున వైభవంగా శనిదోశ నివారణార్థం వారివారి గోత్రనామాలచే వైభవంగా హెూమం నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి ఆలయ నిర్వాహకులు ఆమెడ కిషన్ ,చింతకుంట గంగాదర్ కమీటీ సభ్యులు చక్కటి వసతి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆచార్య కళ్యాణ్ తెలియచేశారు.

## తాసిల్దార్ కార్యాలయంలో కన్ఫ్యూజన్




**కొమరం భీం జిల్లా ప్రతినిధి మార్చ్ 26 ప్రజా జ్యోతి** ప్రజల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలకు అర్థం కాని రీతిలో ప్రభుత్వ అధికారులు కొమురం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండలం తాసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ అధికారులు ప్రజలకు అర్థం కాని రీతిలో ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలగజేస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది అసలు అధికారులు ఎవరూ అటెండర్ లేవరు తెలియని పరిస్థితిలో ప్రభుత్వ కార్యాలయం ఉందనడంలో ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదంటున్న స్థానిక ప్రజలు ఏ అధికారి ఏ సెక్షన్ కు సంబంధించిన అధికారి సూచిక బోర్డులు కనిపించని పరిస్థితి ప్రభుత్వ కార్యాలయానికి వచ్చిన ప్రజలకు జవాబు దారి తనంగా లేకుండా ఎవరిష్టం వారిది అన్న చందంగా వేవరిస్తూ న్నా అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని స్థానికుల కోరారు.

# ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత

**మొదటి పేజీ తరువాయి...**

మరియు సిబ్బంది తో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో బాగంగా తనిఖీలు నిర్వహించి తగిన ధ్రువ పత్రాలు లేని 45 ద్విచక్ర వాహనాలను, 3 ఆటోలను సీజ్ చేయటం జరిగింది.ఈ సందర్భంగా సీ ఐ మాట్లాడుతూ....నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , కాలనీ లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కాలనీ లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమ-ర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఎవరైనా నిషేధిత గంజాయిని విక్రయించిన లేదా రవాణా చేసిన మాకు సమాచారము ఇవ్వాలని , అట్టివారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి 2 టౌన్ ఎస్సై మహేందర్ , తాళ్ళగురిజాల ఎస్సై రమేష్, నెన్నెల ఎస్సై ప్రసాద్ మరియు సర్కిల్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పాల్గొన్నారు.



# ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన ఆర్డీవో





**బెల్లంపల్లి, మార్చి 26(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో బుధవారం బెల్లంపల్లి ఆర్డీఓ ఎమ్మార్వో ఇమ్రాన్ తో కలిసి ఎరువులు దుకాణం మరియు పురుగుమందుల దుకాణాన్ని సందర్శించి తనిఖీ చేశారు. ఆనతరం తాహసిల్దార్ కార్యాలయంలో సీడీఆర్ఎస్ ప్రజావాణి దరఖాస్తు విచారణ నిర్వహించారు.. తహశీల్దార్ కార్యాలయంలోని అన్ని ఎఫ్పి షాపు డీలర్లను సందర్శించి సమావేశాలు నిర్వహించారు.. ఈ సమావేశంలోహోమండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు ధర పలికిన మామిడి తోట వేలంపాట

**మొదటి పేజీ తరువాయి...**

రూ. 4,66,00 0/-వచ్చినట్లు పీ వో తెలిపారు. ఐటీడీఏ చరిత్ర లో ఇంత ఆదాయం బహిరంగ వేలంలో మొదటిసారి వచ్చింద ని, ఈ సంవత్సరం మంచి పం ట వచ్చిందని, దీని వెనక రెం డు సంవత్సరాలుగా ఐటీడీఏ ప్రాజెక్ట్ ఉద్యాన అధికారి సందీ ప్ కుమార్, ఉద్యాన విభాగ సి బ్బంది కృషి ఉన్నదని స్పష్టం చేశారు. సరైన సమయంలో ఎరువులు, నీళ్లు అందించటం తో పాటు, అవసరమైన సస్య రక్షణ చర్యలు చేపట్టినట్లు తెలి పారు. ఈ మేరకు తోటను ద క్కించుకున్న వ్యక్తికి ప్రాజెక్ట్ అ ధికారి శు భాకాంక్షలు తెలియ జేశారు. ఈ వేలంపాటలో వే లంపాట కమిటీ సభ్యులు గిరి జన సంక్షేమ అధికారి (డిటిడి ఓ) జాదవ్ అంబాజీ, పరిపాల న అధికారి (ఏఓ) దామోదర్ స్వామి, ప్రాజెక్ట్ ఉద్యాన అధి కారి (పిహెచ్ ఓ) గుడి మళ్ల సందీప్ కుమార్, ఉద్యాన వి భాగ సిబ్బంది జయరాజు, అర్పి త, సాయి రాజ్, పూజ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### పుచ్చతోట పరిశీలన

బహిరంగ వేలంపాట అనంత రం ఉద్యాన నర్సరీ లో సాగు చేస్తున్న పుచ్చకాయ సాగు ని పరిశీలించి, ప్రాజెక్టు ఉద్యాన అధికారి (పిఎచ్ఓ) గుడిమల్ల సందీప్ కుమార్ ని సాగు వివ రాలు అడిగి తెలుసుకొని మొ దటి సారి ఉద్యాన నర్సరీ లో పుచ్చకాయ సాగు పై అధ్యా యనం చేస్తున్నందుకు అభినందించారు.



# ఆర్టీసీ బస్టాండ్‌లలో ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలి

## డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ డిఎం రాజశేఖర్‌కి వినతి

**ఆసిఫాబాద్ మార్చ్ 26 ప్రజా జ్యోతి ప్రతినిధి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ నియోజకవర్గం, సిర్పూర్ కాగజ్ నగర్ నియోజకవర్గ ఆర్టీసీ బస్టాండ్ లలో అరకొర సౌకర్యాలు ఉన్నాయని,ముఖ్యంగా మహిళల కొరకు పబ్లిక్ టాయిలెట్స్ సరిగ్గా లేవని మహిళలకు ఇబ్బందులు కలుగుతున్నాయని త్రాగునీటి సౌకర్యం లేదు ఫ్యాన్స్ పనిచేయడం లేదని,పార్కింగ్ స్థలం సరిపోవడం లేదని ప్రయాణికులకు కూర్చోడానికి సరిపడ కుర్చీలు లేవని, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని,బుధవారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిఎం రాజశేఖర్కి వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ల అభివృద్ధి చేయాలని కోరారు, వాంకిడి మండలం బస్టాండు ఉపయోగంలో లేదని దానిని బాగు చేసి ప్రయాణికులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని డిఎంని కోరినట్లు పేర్కొన్నారు. స్పందించిన ఆర్టీసీ డిఎం అభివృద్ధికి మా వంతుగా కృషి చేస్తామని బరోసాన్ని కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకానంద్, గొడిసెల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ శివాలయం, శివపంచాయతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఎస్సైకి ఆహ్వానం

**ఆసిఫాబాద్ మార్చ్ 26 ప్రజా జ్యోతి ప్రతినిధి** శ్రీ శివాలయం, శివపంచాయతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల ఎస్సై ప్రశాంత్ కి బుధవారం ఆహ్వాన పత్రాలు అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ ఆధ్వర్యంలో గ్రామస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు,అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ తేజపూర్ గ్రామంలో నూతన శివాలయ మందిరం, శివపంచాయతన విగ్రహ ప్రతి స్థాపన మహోత్సవం ఉందన్నారు. తేదీ3వ తేదీ నుంచి 4వ నెలలో ,4వ తేదీ వరకు రెండు రోజులు ఈ మహోత్సవం జరుగుతుందని తెలిపారు.ఇట్టి మహోత్సవానికి ఎస్సై రావాలని కోరినట్లు తెలిపారు. ఈ యొక్క మహోత్సవానికి భక్త జనులు తండోపతండాలుగా తరలి రావాలని పిలుపునిచ్చారు.





# బిల్లు మంజూరు చేయాలంటే కమీషన్ ఇవ్వాల్సిందేనట

## చెన్నూరు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఆవేదన

**ప్రజాజ్యోతి మార్చి 26(చెన్నూరు)** అమ్మా ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా చెన్నూరు కస్తూరి భా పాఠశాలలో నిర్వహించిన పలు పనులకు సంబదించిన బిల్లులు మంజూరు చేయకుండా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అంగ అరుణ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అమ్మా ఆదర్శ పాఠశాలలో భాగంగా దాదాపు 4లక్షల 51వేల రూపాయల పనులు మంజూరు కాగా, అప్పు చేసి మరీ అట్టి పూర్తి పనులు చేయించామని, అందులో కొంత బిల్లు ఇప్పటికే వచ్చాయని మరో 55వేల రూపాయలు రావాల్సి ఉండగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సుమలత బిల్లు మంజూరు చేయాలంటే తనకు కూడా కొంత వాటా ఇవ్వాలంటూ బిల్లు మంజూరు చేయడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. అట్టి విషయమై జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా డీఈవో కు పిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని, ఇప్పటికైనా తన ఆవేదనను అర్థం చేసుకొని ఉన్నతాధికారులు తనకు రావాల్సిన బిల్లు మంజూరు చేయాలని అరుణ కోరుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన రాజీవ్ యువ వికాసం స్కీం పొడిగించాలి




**బెల్లంపల్లి, మార్చి 26 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన రాజీవ్ యువ వికాసం స్కీం తేదీని పొడిగించాలి,రేషన్ కార్డుతో సంబంధం లేకుండా దరఖాస్తులు తీసుకోవాలి ఎంపీపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్, ఈ సందర్భంగా ఏం సిపిఐయు పార్టీ కార్యాలయంలో ఎం సి పి ఐ పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వేంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం బాగానే ఉంది కానీ తాసిల్దార్ ఆఫీసులలో క్యాస్ట్ ఇన్కమ్ సైట్ ప్రాబ్లమ్ వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అదేవిధంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని రేషన్ కార్డుతో సంబంధం లేకుండాఈ యొక్క పథకానికి అర్హులు అయ్యే విధంగా ప్రభుత్వం చూడగలరని ఇదే అదునుగా తీసుకొని కొంతమంది నాయకులు ప్రజల దగ్గర డబ్బులు లాగాలనే ప్రయత్నాలు చేస్తా ఉన్నారు ప్రజలు మోసపోకుండా ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకోగలరు తాసిల్దార్ ఆఫీసులలో క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్లు కూడా వేగవంతం చేయాలని బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పందించి ప్రభుత్వానికి తెలియజేయాలని కోరడం జరుగుతుంది అని తెలిపారు.